# 7

# “ఇచ్చుట (ఎక్కువ) ధన్యము”

ఆది సంఘము ఆశ్చర్యకరమైన జన సంఘము. నేడు అనేక మందికి చాలా కష్టంగా ఉండే ఒక పనిని వారు చేశారు. అది ఎంత విశేషమయ్యిందంటే – అపొస్తలుల కార్య గ్రంథంలో అది రెండుసార్లు ప్రస్తావించబడింది.

> విశ్వసించినవారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కరకొలది పంచిపెట్టిరి (అపొస్తలుల కార్యములు 2:44, 45).

> భూములైనను ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మినవాటి వెల తెచ్చి అపొస్తలుల పాదములయొద్ద పెట్టుచు వచ్చిరి. వారు ప్రతివానికి వానివాని అక్కరకొలది పంచిపెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువలేకపోయెను.
>
> కుప్రలో పుట్టిన లేవీయుడగు యోసేపు అను ఒకడుండెను. ఇతనికి అపొస్తలులు, హెచ్చరిక పుత్రుడు అని అర్థమిచ్చు బర్నబా అను పేరు పెట్టియుండిరి. ఇతడు భూమి గలవాడైయుండి దానిని అమ్మి దాని వెల తెచ్చి అపొస్తలుల పాదములయొద్ద పెట్టెను (అపొస్తలుల కార్యములు 4:34-37).

ఈలాటి దాతృత్వపు కార్యములు మొదటి శతాబ్దపు క్రైస్తవుల మధ్య ఎక్కడో ఒకటిగా జరిగిన సందర్భాలు కావు. యూదాను దాటి సంఘం విస్తరించినందున, ఉత్తర దిశగా 300 మైళ్లు (అంటే 480 కి. మీ.) దూరంలో సిరియాలోని అంతియొకయలో సంఘ స్థాపన జరిగింది. అగబు అనే ఒక ప్రవక్త యెరూషలేమునుండి అంతియొకయకు వచ్చి మహా గొప్ప కరవు రాబోతున్న సంగతిని ప్రకటించాడు. క్లౌదియ చక్రవర్తి ఏలుబడి కాలంలో లోకవ్యాప్తమైన కరవు వచ్చింది (అపొస్తలుల కార్యములు 11:27, 28). యూదయవలె అంతియొకయ కూడ బాధింపబడింది. అయితే అంతియొకయలోని క్రైస్తవులలో “ప్రతివాడును తన తన శక్తికొలది యూదయలో కాపురమున్న సహోదరులకు సహాయము పంపుటకు నిశ్చయించుకొనెను. ఆలాగున చేసి బర్నబా, సౌలు అను వారిచేత పెద్దల యొద్దకు దానిని పంపిరి” (అపొస్తలుల కార్యములు 11:29, 30).

కొన్ని సంవత్సరాల తరువాత, పాలస్తీనాలో యూదులలోనుండి క్రైస్తవులైనవారి అవసరతలకు సహాయము చేయునట్లు మాసిదోనియ, అకయ, గలతీయ ప్రాంతంలో అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారిని పౌలు ప్రోత్సహించాడు. తాను వచ్చినప్పుడు చందా పోగు చేయకుండ, వారిలో ప్రతివాడు ప్రతి ఆదివారమున దాన్ని కూడబెట్టి ఉంచమని అతడు వారినడిగాడు (1 కొరింథీయులకు 16:1, 2).

## ఆరాధనగా కానుకలు సమర్పించుట

వారపు కానుకల సమర్పణను దేవునికి ఆరాధనగా భావించడానికి బైబిలులో ఆధారముందా? ఆదివారమున వారు ఆరాధనకు కూడి వచ్చినప్పుడు కానుకలు పోగుచేయవలెనని కొరింథులోని క్రైస్తవులకు పౌలు ఉపదేశించాడు. కానుకలు పోగు చేయడానికి కేవలం అనుకూలమైన సమయాన్ని మాత్రమే అపొస్తలుడు సలహా యిస్తున్నాడా? కానుకలు ఆరాధనలో భాగంగా భావింపబడిందా లేక దేవుని ఆరాధనకు అది సంబంధం లేని కార్యమా?

ఈ ప్రశ్నకు జవాబుగా, Andy T. Ritchie యిలా వ్రాశాడు:

> ఆరాధనలో చాలా "కార్యాలు" ఉన్నాయని అందులో "కొంత సొమ్ము నిలువ చేయవలెను" అనునది ఒకటని మనకు చెప్పబడిన ఉపదేశాన్ని మనలో చాలమంది విన్నామన్నది నిస్సందేహం. గనుక, కానుకల సమర్పణ ఈ జాబితాకు సంబంధించిందనే తీర్మానానికి యాంత్రికంగా వచ్చాం. సంఘం పనికి దానికి డబ్బు అవసరమని, అందువలన సహాయం చేయడం మన బాధ్యతయనే వ్యాఖ్యానం తప్ప దాన్ని గూర్చి ఎన్నడూ ఎక్కువగా ఆలోచించలేదు.

తరువాత అతడు యిలా అడిగాడు:

> అయితే మనం మన భావాలకు (పొదునుపెట్టి) రేకెత్తించి దేవునికి కానుకల సమర్పణ అనేది అణకువయు భక్తియు గలిగి ఎరిగి చేసే కార్యముగా సూచించకూడదా?[1]

ఈ ప్రశ్నకు బైబిలు ప్రకారం జవాబు చెప్పాలంటే, క్రైస్తవ్యంలో ఉన్న హెబ్రీవాళ్లను ఆలోచిద్దాం. పౌలు ఆ పూర్వికుల చరిత్రనుండి వచ్చాడు. దేవునికి యిచ్చుట అనేది బైబిల్లో ప్రస్తావించబడిన రెండవ చురుకైన జవాబైయుంది (ఆదికాండము 4:3–5). మొదటిదేమో విధేయత (ఆదికాండము 2:16, 17). మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదని దేవుడు ఆదాముకు ఆజ్ఞాపించాడు. అర్పణలకు సంబంధించినది ఆదికాండంలో దాఖలు చేయబడలేదు, కాని హెబ్రీ పత్రిక యొక్క రచయిత యిలా అన్నాడు, "విశ్వాసమును బట్టి హేబెలు కయీనుకంటె శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను, ..." (హెబ్రీయులకు 11:4). విశ్వాసాన్నిబట్టి ఏదైనా చేయక ముందు, దేవుని యొద్దనుండి ఉపదేశం కావాలి. "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17).

దేవుని ప్రజలు ఎల్లప్పుడు కానుకలిచ్చు జనులుగానే ఉన్నారు. కానుకలిచ్చుట ఎల్లప్పుడు జవాబుగానే దేవుడు కోరుతున్నాడు. తన కొల్ల సొమ్ములో అబ్రాహాము షాలేము రాజును దేవుని యాజకుడైన మెల్కీసెదెకుకు పదియవ వంతునిచ్చాడు (ఆదికాండము 14; ప్రత్యేకించి 18నుండి 20 వచనాలవరకు). తన దీవెనలన్నిటిలో యాకోబు దేవునికి పదియవవంతు యిస్తానని వాగ్దానం చేశాడు (ఆదికాండము 28:20–22).

ధర్మశాస్త్రం క్రింద పలు రకాలైన బలులు అర్పణలకు రెండు బలిపీఠాలకు పిలుపునిచ్చాయి. ప్రత్యక్ష గుడారము (తరువాత దేవాలయం) వెలుపల దహన బలులను

తీసికొంటుంది. లోపల ఉండిన బలిపీఠం ధూపం అర్పింపబడేది. ఈ బలిపీఠములు దేవునికి అర్పణలు అర్పించబడేవి. లేవీయకాండం మొదటి ఏడు అధ్యాయాల్లో దేవునికి ఆయా బలులు, అర్పణలు అర్పించే ఉపదేశాన్ని యిస్తాయి.

యూదాలో నిజమైన సత్యారాధనను ఎజ్రా, నెహెమ్యాలు పునరుద్ధరించినప్పుడు, నిబంధన పునరుద్ధరణ వస్తువుల మధ్య దేవుని యింటి సేవకులకొరకు ప్రతి సంవత్సరం షెకెలులో మూడవ వంతు చెల్లించే అంగీకారాలు చేయబడ్డాయి. ప్రజలు దహనబలులు, పాపపరిహారార్థ బలులు, ధాన్యపు అర్పణలు చెల్లించవలసియుండేది. వారు ప్రథమ ఫలాలు, భూమినుండి, ప్రతి వృక్షమునుండి దేవుని మందిరానికి వార్షికంగా తెస్తునే ఉండాలి. లేవీయులకొరకు పదియవవంతు సమర్పించ వారు యిష్టపడ్డారు. లేవీయులు వారు పొందిన దానిలోనుండి దశమ భాగం దేవుని మందిరానికి యివ్వనిష్టపడ్డారు – దేవుని మందిరము నిర్లక్ష్యపెట్టబడకుండునట్లు ఏర్పాట్లు జరిగాయి (నెహెమ్యా 10:32–39).

దేవునికి యిచ్చే విషయంలో వారు చేసిన వాగ్దానాలను నిలుపుకొనకపోయినందుకు యూదా శిక్షింపబడిన సంగతి పాత నిబంధన చివరి పుస్తకం తెలుపుతుంది. మలాకీ ద్వారా దేవుడు వారిని యిలా అడిగియున్నాడు, “మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? అయితే మీరు నాయొద్ద దొంగిలితిరి; ‘దేనివిషయములో మేము దొంగిలితిమని’ మీరందురు. పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి. ఈ జనులందరును నాయొద్ద దొంగిలుచునేయున్నారు, మీరు శాపగ్రస్తులైయున్నారు. నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; ...” (మలాకీ 3:8–10).

పరలోకమందు ధనము కూర్చుకొండని ప్రభువు తన శిష్యులకు బోధించారు (మత్తయి 6:19–21). ఇవ్వడంలో ఉన్న సరియైన ఉద్దేశం, విధానం అనేవాటిని ఆయన బోధించారు (మత్తయి 6:1–4). వారి కానుకలు మనుష్యులను ఒప్పింప (యింప్రెస్) చేయడానికి కాదు, కాని పేదలకు సహాయపడేలా దేవుడు తమ్మును దీవించేలా రహస్యంగా యివ్వమనియు, వారి కానుకలు దేవుని ఆనందింపజేయడానికై ఉండాలి గాని, మనుష్యులను కాదు. కానుకల పెట్టెలో జనులు కానుకలు వేయుచుండగా, ఎక్కువ మొత్తాలను వేసే కొందరిని యేసు చూచారు. ఒక పేద విధవరాలు రెండు కాసులు మాత్రమే వేసింది. దీనిని ప్రభువు తన శిష్యుల దృష్టికి తెచ్చి వారితో యిలా అన్నాడు: “కానుకపెట్టెలో డబ్బులు వేసిన వారందరికంటె ఈ బీద విధవరాలు ఎక్కువ వేసెనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. వారందరు తమకు కలిగిన సమృద్ధిలోనుండి వేసిరి గాని, యీమె తన లేమిలో తనకు కలిగినదంతయు, అనగా తన జీవనమంతయు వేసెనని చెప్పెను” (మార్కు 12:43, 44).

ఈ పూర్వ చరిత్రలోనుండి ఆది క్రైస్తవులు దేవునికి కానుకలు సమర్పించ నేర్చుకున్నారు. ఈ పూర్వగాథనుండియే పౌలు కూడ కానుకలివ్వ నేర్చుకున్నాడు. నాలుగు సువార్త రచనలలో ఎక్కడా కనబడని ప్రభువువారి మాటలను అతడిస్తున్నాడు: “పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము” (అపొస్తలుల కార్యములు 20:35బి). సంఘ

కానుకల సమర్పణను గూర్చి చర్చ సంఘ ఆదాయాన్ని పెంచడం కాదు గాని, ఆరాధనను పెంచడానికి ఉద్దేశించబడింది.

## దైవ ఉపదేశం ప్రకారం కానుకలు సమర్పించడం

కానుకల సమర్పణకు పౌలు నిర్వచనం ఆరాధనను వ్యక్తపరచేదిగా సూచిస్తుంది. వాస్తవానికి, క్రొత్త నిబంధనలో వేరెక్కడ కన్పించే దానికంటెను క్రైస్తవ కానుకల విషయమై పౌలు యిచ్చిన ఉపదేశం బహు సంపూర్ణమైనదియునైయుంది. యూదయలోని పేదవారి కొరకు కొరింథులోని క్రైస్తవులకు అతడిచ్చిన ఉపదేశాన్ని ముందుగానే ప్రస్తావించుకున్నాం. తమ యొద్ద "కొంత సొమ్ము నిలువ చేయాలని" – ఆదివారమున వారు కూడివచ్చినప్పుడు జమ చేయాలని చెప్పాడు (1 కొరింథీయులకు 16:1, 2). ఆ దినాన కానుకలు తీయమని ఎందుకు చెప్పియుంటాడంటే, ఆ దినాన వారు ఏకంగా కూడి వస్తారు; కాని కానుకల సమర్పణలో పౌలు భావనను మనం పంచుకున్నట్టయితే, దేవునికి ఆరాధనా చర్యగా అతడు దాన్ని ఉద్దేశించినట్టున్నాడు.

గ్రీసు దేశస్థుల మధ్యనున్న మాసిదోనియా, అకయ, గలతీయ ప్రాంతపు సంఘాల్లోనుండి పాలస్తీనాలోని యూదుల మధ్యనున్న సంఘాలకు పౌలు రెండు కారణాలను బట్టి కానుకలు తీసికొని వెళ్లాడు. మొదటిది, యూదయలోని పేద క్రైస్తవులకు సహాయం చేయడానికి. రెండవది, క్రైస్తవులైన యూదులకును అన్యజనులకును సామరస్యం కుదిరించడానికి. ఈ రెండు కారణాలు దేవుని పనిగా యోగ్యతలు కలిగిస్తుంది మరియు దేవునికి స్తుతి చెల్లించే ప్రత్యుత్తరంగా నిలిచియుంది. 2 కొరింథీయులకు 8; 9 యిచ్చుటలో పౌలు భావనను బయలుపరుస్తుంది.

క్రైస్తవ కానుక ఎలాటిదైయుండకూడదో పౌలు మొదటిగా వర్ణించాడు. ఇతరులకు తేలికగా మరొకరికి భారంగా ఉండడానికి అది ఉద్దేశింపబడలేదు (8:13). సణగుకొంటూ క్రైస్తవులు యివ్వకూడదు (9:7). అంటే, క్రైస్తవుడు యిచ్చి యివ్వకుండా ఉన్నా బాగుండేది అనుకోకూడదు. చివరిగా, బలవంతం క్రింద క్రైస్తవుడు యివ్వకూడదు (9:7). అంటే, యితరులు యిస్తున్నారు గనుక యివ్వాలనే భావన సరికాదు. యితరులు యిస్తున్నారు గనుక అని మనం యివ్వకూడదు; లేక ఇతరులు మనం యివ్వాలని అనుకుంటున్నారు గనుక అని యివ్వకూడదు గాని యిష్టపూర్వకమైనదై దేవునిపట్ల హృదయపూర్వకమైన ప్రత్యుత్తరమైయుండాలి.

ఇచ్చుట ఎలాటిదైయుండాలో పౌలు విస్తరించి జాబితా యిచ్చాడు:

1. ఇచ్చేవారు "బహు శ్రమలవలన పరీక్షింపబడినా" వారు "అత్యధికంగా ఆనందించేవారై ఉండాలి" (2 కొరింథీయులకు 8:1, 2). దేవునియెడల వ్యక్తపరచే ఆరాధనలో ఆనందం ఒకటైయుందని గత పాఠంలో మనం చదివాం.

2. క్రైస్తవ కానుక సమర్పణ – ఇచ్చు క్రైస్తవులు నిరుపేదలైనా వారి దాతృత్వం బహుగా విస్తరించేలా ఉండాలి (8:1, 2). దేవునిపట్ల కనుపరచే భక్తిచేతనే ఆలాటి దాతృత్వపు బుద్ధి కలుగుతుంది. దేవునిపట్ల కనుపరచే దాతృత్వము ఆరాధనను వ్యక్తపరచునదై ఉంటుంది.

3. వారి సామర్థ్యాన్ని మించి యివ్వాలని క్రైస్తవులు ఎదురు చూడబడరు. అయితే దేవుని యొక్క ఈ పరిచర్య నిమిత్తము మాసిదోనియాలోని కొందరు క్రైస్తవులు తమ సామర్థ్యానికి మించి యిచ్చారు (8:3, 12). ఆలాటి కానుక త్యాగపూరితమైన ఆరాధనయై ఉంటుంది.

4. ఇతర క్రైస్తవులకు సహాయం చేసే అవకాశం కొరకు మాసిదోనియాలోని క్రైస్తవులు వేడుకున్నారు (8:4). ఇతర పరిశుద్ధుల మధ్య దేవుని పని నిమిత్తమై అభినందించే ప్రేమనుండి వచ్చే ఆరాధనయై ఉంటుంది.

5. ధారాళముగా యిచ్చు ఈ క్రైస్తవులు మొదటిగా తమ హృదయాలను దేవునికి సమర్పించుకున్నారు (8:5). మొదటిగా దేవునికి తన్నుతాను అప్పగించుకొనకుంటే ఒక వ్యక్తి ధారాళంగా యివ్వలేడని యిందు గుప్తమైయుంది. ఇచ్చువాని హృదయం లేని కానుక వట్టిది తనకు నిష్ప్రయోజనమైనది. దేవునికి మనలను సమర్పించుకొనడం రోమా 12:1, 2లో దేవునికి ఆరాధనగా దృష్టింపబడుతుంది.

6. దేవునికి యిచ్చుట కృపా కార్యమైయుంది (8:6), ఇందులో మనం ఎదుగుతునే ఉండాలి (8:7).

7. ఇచ్చుట అనేది అటు దేవునిపట్లను, ఇటు ఒకరికొకరికిని మన యథార్థమైన ప్రేమను రుజువు చేస్తుంది (8:8). సంఘానికి అవసరం గనుక గిఫ్ట్‌ను యివ్వకూడదు. ఇచ్చుట దేవునిపట్ల మన ప్రేమను వ్యక్తపరచునదైయుండాలి. ఇది ఆరాధన!

8. ఇచ్చుట క్రీస్తు మాదిరిని వెంబడిస్తుంది, “ఆయన ధనవంతుడైయుండియు మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను” (8:9). ఆత్మసంబంధంగా మనం ఎంత ధనవంతులముగా చేయబడ్డామో గుర్తించినప్పుడు, తండ్రికి సొంతమైన దానికంతటికిని వారసులంగా, ఆ ధన సమృద్ధినుండి యిచ్చేది ఆరాధనయౌతుంది.

9. ఇచ్చుట – సాటి క్రైస్తవుల మధ్య సమానత్వాన్ని ప్రసాదిస్తుంది (8:13, 14). ఈ సమానత్వము సహవాసాన్ని, పాలుపొందడాన్ని, పాలివారవ్వడాన్ని, కలిసియుండడాన్ని తెలుపుతుంది. ఇదంతయు కలిసి సంఘముగా చేరిన ఆరాధన అవుతుంది.

10. దేవుని పనిలో పాలుపొందడానికి గల సంసిద్ధతను యిచ్చుట సూచిస్తుంది (8:11, 12; 9:2).

11. ఇచ్చుట హృదయ సంబంధమైనది. సంతోషంగాను, ఉద్దేశపూర్వకంగాను చేయ సంకల్పం కలిగిందిగాను యిచ్చువాని హృదయం ఉండాలని దేవుడు కోరుచున్నాడు (9:7). సంతోషంగాను, ఉద్దేశపూర్వకంగాను హృదయంలోనుండి ప్రేమతో పొర్లివచ్చేది దేవునికి ఆరాధనయైయుంటుంది.

12. సమస్త ఈవులనొసంగు దేవునిచే దీవించబడతాడు – విత్తుటకు ఆయన విత్తనాన్ని దయచేస్తాడు (9:10, 11). ఆరాధన అంతటిలో, ఎవరు ఆరాధన పొందుతున్నారో ఆయనచే ఆరాధికుడు దీవించబడతాడు. అందువలన “పుచ్చుకొనుటకంటె యిచ్చుట ధన్యతయై” ఉంటుంది (అపొస్తలుల కార్యములు 20:35).

13. ఇచ్చుటవలన యిచ్చువానినుండి, పుచ్చుకొనువానినుండి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడతాయి (9:11-15). ఏ రూపంలోనైనా దేవునికి కృతజ్ఞతాస్తులు చెల్లించుట ఆరాధనయే.

## ముగింపు

దేవుని సంకల్పం ప్రకారం యిచ్చుట అనేది నిజమైన ఆరాధనకు సంబంధించిన ప్రతి లక్షణమును కలిగియుంది. అది కోరదగినదైనప్పటికిని, ఈ రెండింటిని వేరు చేయడం కష్టం. "ఇచ్చు విషయముపై ఉపదేశించేటప్పుడు, అది ఆరాధన అనే వాస్తవాల మీదను, జమా ఖర్చులకు కావలసిన డబ్బుకంటెను వినయ భయభక్తులతో దేవునికి లోబరచుకొనడంపై అది కేంద్రీకరింపబడియుంది" అని Jimmy Jividen సలహా యిచ్చాడు.[2]

ఇచ్చుటను గూర్చి ఉపదేశించడానికి అనేక స్థానిక సంఘాలు సున్నితంగా భావిస్తాయి. స్థానిక సంఘాలమీద "సంఘాలు కాని" వాటికి మధ్య ఉండే విమర్శ ఏమంటే – డబ్బు కొరకు విన్నవించుకోవడమే.[3] సంఘ పరిచర్యల కొరకు దర్శించ వచ్చినవారు కానుక లేయవలసిన అవసరత లేదని కొన్ని స్థానిక సంఘాలు ప్రకటించాయి. కొందరు ఆరాధనా సమయంలో కానుకలు పట్టేదే లేదు. పోష్టు ద్వారా గాని వేరే యితర విధానాల్లో గాని తమకు కలిగినది అర్పించునట్టు ప్రోత్సహించుతారు. వారి సంఘ కూడికలలో యిచ్చుట మీద ప్రసంగం గాని, ఉపదేశం గాని కొందరు చేయనివ్వరు. ఒకటికంటె ఎక్కువ సందర్భాల్లో గెస్టు స్పీకర్‌గా ఆహ్వానించబడినప్పుడు, యిచ్చుటమీద మాట్లాడవద్దని (పిలిచినవారు) నన్ను అడిగారు. ఇటీవల, ఆదివారం ఉదయ కాలపు (ఆరాధనలో) ఒక సంఘంలో నేను మాట్లాడవలసి వచ్చింది. ఆదివారపు ఉదయం క్లాసు కూడ తీసికొంటావా అని తరువాత ఫోన్ కాల్ అడిగింది. అంగీకరించాను. వారు ఏమి చదువుకొంటూ వస్తున్నారో, లేక వారు కోరుకొనే అంశమేదైనా ఉందా అని అడిగాను. నేనేమి మాట్లాడాలో దాని విషయం వారికి ప్రత్యేకమైన కోర్కె ఏమీ లేదట, అయితే మాట్లాడకూడని అంశం వారికి ఒకటి ఉంది, ఇచ్చుటను గూర్చి కాకుండ నేనేదైనా మాట్లాడవచ్చు.

గత పాఠంలో మనం గుర్తించినట్టే, ఆరాధనలో క్రైస్తవులు ఏమి చేస్తారో లేక ఎందుకు వారలా చేస్తారో "సంఘేతరులు" గ్రహింపలేక పోవచ్చు లేక అభినందించలేక పోవచ్చు. వారి మనో భావాల విషయంలో మనం పట్టింపు లేకుండ ఉండకూడదు. మరోవైపు, దేవునికి ఆరాధనా పూర్వకమైన ప్రత్యుత్తరంగా కానుకల సమర్పణను గ్రహించలేకపోవడం, ఆరాధన యొక్క సంపూర్ణమైన భావాన్ని గ్రహించకపోవడమే అయ్యుంటుంది. ఏ సందర్భంలోనైనా, మన బహిరంగ కూడికలో దేవునికి మన స్తుతి కృతజ్ఞతగా సమర్పించే ఆరాధనలో ఈ భాగాన్ని విడిచిపెట్టేలా "సంఘేతర" సమాజం మనకు భయం కలిగించ కూడదు.

## సూచనలు

[1]Andy T. Ritchie Jr., *Thou Shalt Worship the Lord Thy God* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1969), 91. [2]Jimmy Jividen, *More Than a Feeling; Worship That Pleases God* (Nashville: Gospel Advocate Co., 1999), 119. [3]Rick Warren, "Contemporary Approaches to Ministry, Evangelism and Organization: Reaching the Baby Boom Generation," Metropolitan Missions *Occasional Paper* 14 (December 1989): 5.